# Prof.B.RAMA RAJU MEMORIAL LECTURE-I

30.10.2017

ద్రావిడ విశ్వవిద్యాలయంలోని జానపద గిరిజన అధ్యయన శాఖకు చెందిన ఆచార్య పి.సుబ్బాచారి గారు ఆచార్య బి.రామరాజు స్మారక ఉపన్యాస కార్యక్రమాన్ని స్మారక ఉపన్యాస నిధి ద్వారా జానపద గిరిజన అధ్యయన శాఖ ఆధ్వర్యంలో తెలుగు జానపద పితామహుడు ఆచార్య బి.రామరాజు స్మారక ఉపన్యాస కార్యక్రమం సోమవారం జరిగింది.

ఈ కార్యక్రమానికి ప్రముఖ జానపద శాస్త్రవేత్త ఆచార్య బి.ఎ.వివేకరాయ్ గారు ముఖ్య ఉపన్యాసకులుగా విచ్చేశారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు ఆచార్య ఇ.సత్యనారాయణ గారు మాట్లాడుతూ... ద్రావిడ విశ్వవిద్యాలయం అభివృద్ధి పథంలో నడవడానికి ఆచార్య పి.సుబ్బాచారి గారిని ఆదర్శంగా తీసుకుని ఇతర శాఖల్లో కూడా స్మారక ఉపన్యాస నిధిని ఏర్పాటు చేయడానికి ముందుకు రావాలని, ఇటువంటి కార్యక్రమాలు చేయడానికి విశ్వవిద్యాలయం అన్ని విధాలా సహకారం అందిస్తున్న తెలిపారు.

ఈ స్మారక ఉపన్యాస నిధిని ఏర్పాటు చేసిన ఆచార్య పులికొండ సుబ్బాచారి మాట్లాడుతూ... ప్రముఖ జానపద శాస్త్రవేత్త రిచర్డ్ డ్యాన్ గారి స్మారక ఉపన్యాసాలను చూసిన తర్వాత ఆ స్ఫూర్తితో నేను ఈ కార్యక్రమానికి నాంది పలికానని తెలిపారు. ఆచార్య సుబ్బాచారి గారు ప్రారంభంలో లక్ష రూపాయలతో ఈ నిధిని ఏర్పాటు చేశారు. మరళా ఒక లక్ష రూపాయలను ఈ రోజు జరిగిన కార్యక్రమంలో నిధికి విరాళంగా ఇచ్చారు.

సామాజిక మరియు మానవ శాస్త్రాల పీఠాధిపతి ఆచార్య ఎన్.కనకరత్నం మాట్లాడుతూ... ఆచార్య బిరుదరాజు రామరాజు గారు తెలుగు రాష్ట్రాలలో జానపద అధ్యయన శాఖ ఏర్పాటులో కీలకపాత్ర పోషించారని తెలిపారు. స్వాతంత్ర్య సంగ్రామంలో పాల్గొన్న రామరాజు గారు మాజీ ప్రధాని పి.వి.నరసింహారావు గారికి, కాళోజీ నారాయణరావు గారికి సన్నిహితులు అని తెలిపారు.

శ్రీ రామరాజు గారి స్మారక ఉపన్యాసంలో ఆచార్య బి.ఎ.వివేకరాయ్ గారు మాట్లాడుతూ... జానపద కథనాలు పశుపోషక సంస్కృతుల నుంచి పుట్టుకొచ్చాయని, పురాణ గాథలు అన్నీ ఆయా సామాజిక వర్గాల అస్థిత్వాలను ప్రతిబింబిస్తాయని తెలిపారు. బ్రిటీషు వారి పాలనాకాలంలో పురాణ గాథలను సేకరించారని, అవి పాక్షికంగా చారిత్రక సత్యాలను తెలియజేస్తున్నాయని, గాయకులు క్లుప్తంగా ఉన్న పురాణగాథను ఆయా సాంస్కృతిక సందర్భాలలో విపులంగా ప్రదర్శిస్తారని తెలిపారు. దక్షిణ భారత దేశంలోని మౌఖిక పురాణగాథలను ఆంగ్లంలోకి అనువదించాలని తెలిపారు. రాజకీయ, భాషాపర సరిహద్దులను చెరిపివేస్తే తెలంగాణ, కర్ణాటక, ఆంధ్ర, తమిళనాడులు ఒక ప్రత్యేక సంస్కృతిక, భౌగోళిక స్థితితులను ప్రతిబింబిస్తాయని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఆచార్య శారద, డా.ఎమ్.ఎన్.వెంకటేష్, డా.శ్యామల, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ కో–ఆర్డినేటర్ డా.ఎ.కె.వేణుగోపాల్‌రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులున్నారు.




Viveka Rai


Viveka Rai
2017